# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 354 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 11-2-2025 | వెల : .రూ. 5.00




### కుంభమేళాకు హాజరైన
# రాష్ట్రపతి ముర్ము

- ఘనంగా స్వాగతించిన సిఎం యోగి, గవర్నర్ ఆనందీబెన్
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన ద్రౌపది

**ప్రయాగరాజ్,**
ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. సోమవారం -మిగతా 3 లో



## పరీక్షలే సర్వస్వం కాదు..

- మనం రోబోలం కూడా కాదు
- పరీక్షలను సమర్థంగా ఎదుర్కొనేలా ముందుకు సాగాలి
- బంతిపై బ్యాటర్ దృష్టిలా చదువుపై శ్రద్ధ పెట్టాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి పెంచరాదు
- పరీక్షాపై చర్చా కార్యక్రమంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**
తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్స్‌గా ప్రదర్శించవద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు. పరీక్షలే సర్వస్వం కాదన్నారు. మనం రోబోలం కాదని, మనషులమని, ఒక దగ్గరే గిరిగీసుకొని ఉండొద్దని సూచించారు.'బయటినుంచి వచ్చే ఒత్తిడి మీద కాకుండా చదువుమీద దృష్టిపెట్టాలి. స్టేడియంలో వీక్షకులు కేకలేస్తూ, కేరింతలు కొడుతూ ఎంతగా శబ్దాలు చేస్తున్నా.. బ్యాటర్ దృష్టి మాత్రం బంతిపైనే ఉంటుంది.
-మిగతా 3 లో

### ఇందిరమ్మ ఇళ్లకు
# ఉచిత ఇసుక

**తక్కువ ధరకే ఇసుక దక్కేలా చర్యలు**



- పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలి
- ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలి
- ఇసుక రీచ్‌లపై నిఘా పెంచాలి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,** (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలని అన్నారు. -మిగతా 3 లో



## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్ల దాఖలు
- నేడు నామినేషన్ల పరిశీలన

**కరీంనగర్,**
కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నామినేషన్లు వెల్లువెత్తాయి. ఇప్పటి వరకు 60కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం సాయంత్రంతో నామినేషన్ల దాఖల గడువు ముగిసింది. ఈ ఎన్నికల్లో దాఖలైన నామినేషన్లను మంగళవారం పరిశీలించనున్నారు. అయితే ఈ నామినేషన్లు ఉప సంహరించుకోనే గడువు 13వ తేదీతో ముగియనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 8.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ ఎన్నికల -మిగతా 3 లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ

- ఫాంహౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా ఎందుకు
- టీపీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్,**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు చేతులు కలిపాయని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఫాం హౌస్‌కే పరిమితమైన మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రతిపక్ష హెూదా
-మిగతా 3 లో



## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

- సమయం కోరిన అసెంబ్లీ సెక్రటరీ లాయర్
- మరోమారు 18కి వాయిదా వేసిన సుప్రీం

**న్యూఢిల్లీ,** (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారాస ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోమారు వాయిదా పడింది. ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవడంలో తెలంగాణ స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం -మిగతా 3 లో



## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

- నూతన టూరిజం పాలసీలో పొందు పర్చండి
- అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం

**హైదరాబాద్,**
రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్,
-మిగతా 3 లో



## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

- కాశీలో పెరిగిన వాహనాల రద్దీ
- పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు

**వారణాసి** (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు పోటెత్తుతున్నారు. రోజులు గడుస్తున్నా రద్దీ మాత్రం తగ్గడం లేదు. రోజుకు సగటున 1.44 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ముగించుకున్న భక్తులు.. కాశీ, అయోధ్యలకు వెళ్తున్నట్లు తెలిపారు. భక్తుల తాకిడి విపరీతంగా పెరుగుతుండడంతో కాశీలోని పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. -మిగతా 3 లో

### తెలంగాణలో ఏడాదిగా
# కౌరవ పాలన

- అధికారంలోకి వచ్చాక రైతులు సహా అందరికీ మోసం
- రైతలు భూములు గుంజుకోవడమే రేవంత్‌కు తెలుసు
- బిఆర్ఎస్ రైతు నిరసన సభలో కెటిఆర్ విమర్శలు



**నారాయణపేట,** (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కొడంగల్‌లో భారాస రైతు నిరసన -మిగతా 3 లో

# పరీక్షలే సర్వస్వం కాదు..

(మొదటి తరువాయి)

అలాగే విద్యార్థులు కూడా నేర్చుకోవడంపైనే దృష్టిపెట్టాలి' అని అన్నారు. కంటినిండా నిద్ర, సమతుల ఆహారం ముఖ్యమని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఇతర పిల్లల్లాగే ఉండేలా చూడాలని, మీ పిల్లలు వారికి అత్యంత ఆసక్తి ఉన్న అంశాల గురించి చదివేలా చేయాలని మోదీ సూచించారు. పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పిల్లలతో ముచ్చటించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు ఏటా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పరీక్షా పే చర్చా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 8వ ఎడిషన్ పరీక్షా పే చర్చ వీడియోను సోమవారం ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. దిల్లీలోని సుందరవనంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎప్పుడూ ఒక పెద్ద హాల్‌లో పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, ఒత్తిడి తట్టుకోవడం ఎలా అనే అంశాలపై సోదాహరణంగా వివరించే మోదీ.. ఈసారి విభిన్నంగా విద్యార్థులతో ముచ్చటించారు. సుందరవనంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ప్రధాని బదులిచ్చారు.పిల్లలు తమ ఆసక్తులను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, అందరితో బహిరంగంగా మాట్లాడాలని, తల్లిదండ్రులు తమ సమస్యలను పిల్లలపై రుద్దకూడదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతి పిల్లలు ఏదో ఒక రంగంలో రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం కోసం 3.15 కోట్ల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వారిలో 19.80 లక్షల మంది టీచర్లు, 5.20 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారు. నేరుగా మాత్రం 36 మంది, మిగతావారంతా వర్చువల్‌గా పాల్గొన్నారు. 'ప్రతి విద్యార్థికి భిన్నమైన టాలెంట్ ఉంటుంది. కొంతమంది చదువులో ముందుంటారు. మరికొందరికి మంచి డ్రెస్సింగ్ స్టైల్ ఉంటుంది. విద్య సమగ్ర అభివృద్ధి కోసం ఉద్దేశించినది. విద్యార్థులు నాలుగు గోడలకే పరిమితం కాకూడదు. వారు తమ అభిరుచుల వైపు మళ్లేందుకు స్వేచ్ఛ అవసరం. పరీక్షలే సర్వస్వం అనే భావనలో జీవించకూడదు. పిల్లలకు సలహాలు ఇవ్వకూడదు. వారిలో ఎలాంటి నైపుణ్యాలు ఉన్నాయో గమనించాలి. వారిలో ఉన్న విశిష్టమైన ప్రతిభను వెలికితీయాలి' అని చిన్నారులు, టీచర్లకు మోదీ సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను ప్రధాని ఉదహరించారు. 'సచిన్‌కు చదువు కంటే ఆటల మీదే ఆసక్తి ఎక్కువ ఉండేది. దాన్ని గుర్తించిన అతడి తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించారు' అని ప్రధాని గుర్తుచేశారు. 'సమయపాలన అన్నింటికంటే ముఖ్యం. రేపు మీరు ఏం చేయాలని అనుకుంటున్నారో ఒక కాగితం మీద రాసుకోవాలి. ఏ పని కోసం ఎంత సమయం వెచ్చించాలో ఆలోచించుకోండి. మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌కు ఎక్కువ సమయం, ఇష్టం లేని దానికి తక్కువ సమయం కేటాయించొద్దు. దానికి భిన్నంగా చేయండి. కష్టమైన పాఠ్యాంశాన్ని ఒక సవాలుగా స్వీకరించండి' అని సలహా ఇచ్చారు. 'స్నేహితుల్లో మంచి లక్షణాలు గమనించండి. దానివల్ల ప్రతి పనిలో సానుకూలతను చూసే అలవాటు పెరుగుతుంది. ఇక స్నేహితుల కష్టాలను అర్థం చేసుకునేందుకు వారితో మాట్లాడండని అన్నారు. కేరళ నుంచి వచ్చిన విద్యార్థి ఆకాంన్షా ప్రధాని మోదీని హిందీలో పలకరించారు. దాంతో ఆశ్చర్యపోయిన ఆయన.. ఇంత చక్కగా హిందీ ఎలా నేర్చుకున్నావంటూ ప్రశ్నించారు. 'నాకు హిందీ అంటే చాలా ఇష్టం. నేనొక కవిత కూడా రాశా' అంటూ దానిని చదివి వినిపించారు. అలాగే.. మీరు ప్రధాని కాకపోయి ఉంటే ఏ మంత్రిత్వ శాఖ తీసుకుంటారని ఓ విద్యార్థి మోదీని అడిగారు. దీనికి ఆయన బదులిస్తూ.. 'నైపుణ్యాభివృద్ధి శాఖ అంటే ఆసక్తి' అని చెప్పారు. 'నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవి కాబట్టి నేను నైపుణ్యాల విభాగాన్ని ఎంచుకుంటాను అని చెప్పారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నైపుణ్యాలపై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలు అలసిపోతే పరీక్షల్లో బాగా రాయగలరా? అని అన్నారు. మనం రోబోలము కాదు, మనుషులం. పిల్లలను నాలుగు గోడల మధ్య బంధించి పుస్తకాల చెరసాలలో వేస్తే, వారు ఎప్పటికీ ఎదగలేరు అని ప్రధానమంత్రి అన్నారు. వారికి బహిరంగ ఆకాశం కల్పించాలని, స్వేచ్ఛ కూడా అంతే ముఖ్యమని అన్నారు. పరీక్షల ఒత్తిడి నుండి విద్యార్థులను విముక్తి చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ కార్యక్రమం లక్ష్యం విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారి ఒత్తిడి స్థాయిలను తగ్గించడం, వారు ఆరోగ్యంగా ఉండటానికి ప్రేరేపించడమే ప్రధాన ఉద్దేశం.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ

(మొదటి తరువాయి)

తెలిసిందే. కేటీఆర్ తన పిటిషన్‌లో తెలంగాణ స్పీకర్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాస్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లను ప్రతివాదులుగా చేర్చారు. జస్టిస్ గవాయ్ ధర్మాసనం ఇవాళ ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.అసెంబ్లీ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్ నుంచి సమాచారం కోసం మరింత సమయం కావాలని రోహత్గీ కోర్టును కోరారు. స్పీకర్‌తో చర్చించి వివరాలు అందిస్తామని తెలిపారు. ఇప్పటికే 10 నెలలు పూర్తయిందని.. ఇంకెంత గడువు కావాలని ధర్మాసనం ప్రశ్నించింది. ముకుల్ రోహత్గీ విజ్ఞప్తితో పిటిషన్‌పై తదుపరి విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఈ పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్లమెంటరీ పక్రియను ఫ్రస్టేషన్‌కు గురి చేయొద్దని, ప్రజాస్వామ్యంలో పార్టీలకు హక్కులు ఉంటాయని తెలిపింది. ఎమ్మెల్యేలు పార్టీలు మారి 10 నెలలు అయింది.. ఇది రీజనబుల్ టైం కాదా అంటూ సుప్రీం కోర్ట్ ప్రశ్నించగా..మాకు వాదనలు వినిపించేందుకు రెండు మూడు రోజుల సమయం కావాలని రోహిత్గి కోరారు. మరోవైపు సుప్రీంకోర్టు ఇచ్చిన గత తీర్పుల ప్రకారం రీజనబుల్ టైమ్ అంటే మూడు నెలలు మాత్రమేనని బిఆర్ఎస్ వాదిస్తుంది. రీజనబుల్ టైమ్ అంటే ఎంత సమయం కావాలో చెప్పండని కోర్టు లేవనెత్తింది. అనంతరం ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు, ఈ పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేసింది.

పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగించేలా ఉంటాయని కేటీఆర్ ఆరోపించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల చర్యలతో ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసినట్లు కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కేసు తదుపరి విచారణకు వేచి చూడాల్సి ఉంది. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌కు వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ వరుస పిటిషన్లు దాఖలు చేసింది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితో పాటు వివేకానంద గౌడ దాఖలు చేసిన రెండు పిటిషన్లతో పాటు ఇటీవల తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఒక పిటిషన్ దాఖలు చేశారు. గతంలో పాడి కౌశిక్ రెడ్డి, వివేకా కలిసి పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై పిటిషన్ వేయగా.. మరో ఏడుగురి పేర్లను జత చేసి కేటీఆర్ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఆ రెండు పిటిషన్లను జత చేసి ఈరోజు సుప్రీం ధర్మాసనం విచారణ జరిపింది.ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి దాదాపు 10 నెలలు అవుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదని... వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని కోర్టు ముందు వాదనలు వినిపించారు బీఆర్ఎస్ తరఫు న్యాయవాది. అనంతరం కేసు విచారణను 18కి వాయిదా వేసింది ధర్మాసనం. ఈ క్రమంలో 18న జరగబోయే వాదనలపై ఉత్కంఠ నెలకొంది.

## తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన

(మొదటి తరువాయి)

దీక్ష సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు. అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు. రూ.కోట్లు దోచిపెట్టేందుకే పనిచేస్తున్నారు. మా ఎమ్మెల్యే సీఎం అయితే మాకు మంచి చేస్తారని కొడంగల్ ప్రజలు ఆశించారు. కానీ, రేవంత్ ప్రజల కోసం పనిచేయడం లేదు. భూములు గుంజుకోవాలనేదే ఆలోచనని అన్నారు.. రైతు బంధు డబ్బులు ఎవరికైనా వచ్చాయా?' అని ప్రశ్నించారు. నారాయణ పేట జిల్లా కోస్గిలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మాజీ మంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. మా హయాంలో 73 వేల కోట్ల రూపాయలను 12 సార్లు రైతుల ఖాతాలకు రైతుబంధు పథకానికి అందించామన్నారు. ఇది రైతుల సంక్షేమానికి మా ప్రభుత్వం చేసిన కృషి అని తెలిపారు. కానీ ప్రస్తుతం రైతులకు ఈ ప్రభుత్వం ఒక్కొక్కరికి 17,500 రూపాయలు బాకీ ఉందని, ఈ మొత్తాన్ని త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆయన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి కంది రైతుల ధాన్యం కొనుగోలు చేయలేకపోవడం, బాధాకరమని ఆయన అన్నారు. ఏ ఒక్క గ్రామంలోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగితే, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి రాజకీయాలపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ రైతులకు, పార్టీ కార్యకర్తలకు నష్టం కలిగినా మేము రక్షణగా ఉంటామని కేటీఆర్ అన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం కేవలం కమిషన్ల కోసమే అని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కోస్గి మండల కేంద్రంలో జరిగిన బీఆర్ఎస్ రైతు మహాధర్నాలో కూడా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ ప్రజలు ఉప ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, రేవంత్ రెడ్డిని ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50,000 ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ చెప్పారు. కొడంగల్ ప్రజలు రేవంత్ రెడ్డిని ఎప్పుడు బొంద పెడదామా అని ఎదురుచూస్తున్నారని, ఆయనపై ప్రజల ఆగ్రహం అంతగా పెరిగిందని వ్యాఖ్యానించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో చేతులు కలిపిన బీఆర్ఎస్, బీజేపీ

(మొదటి తరువాయి)

ఎందుకని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫాంహౌస్‌లో కేసీఆర్ సేద తీరుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందని అన్నారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు కరువు అయ్యారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని ఆక్షేపించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా వస్తోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని ఉద్ఘాటించారు. పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్ మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని విమర్శలు చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందన్నారు. మాటకు కట్టుబడి ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చొరవతో రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కుంభమేళాకు హాజరైన రాష్ట్రపతి ముర్ము

(మొదటి తరువాయి)

ఉదయం ఢిల్లీ నుంచి బయల్దేరిన ముర్ము.. 10 గంటలకు ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతికి యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు. రాష్ట్రపతి ప్రయాగ్‌రాజ్‌లో ఎనిమిది గంటలకు పైగా ఉండనున్నారు. బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. అదేవిధంగా కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్‌ను పరిశీలిస్తారు. సాయంత్రం 5.45 గంటలకు ప్రయాగ్‌రాజ్ నుంచి న్యూఢిల్లీకి బయల్దేరుతారు. ఈ నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేశారు. జనవరి 13న పుష్య పౌర్ణమి సందర్భంగా మహాకుంభ్ మేళా ప్రారంభమైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం వరకు ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగుతుంది. ఇప్పటివరకూ 42 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్రస్నానాలు ఆచరించారు. కాగా, ఈ నెల 5న ప్రధాని మోదీ కూడా కుంభమేళాలో పాల్గొన్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించారు. గంగానదికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. 90 నిమిషాల పాటు ఆయన మహాకుంభమేళాలో గడిపారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక

(మొదటి తరువాయి)

ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

(మొదటి తరువాయి)

పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియను మార్చి 8వ తేదీలోగా పూర్తి చేస్తారు. తెలుగు రాష్టాల్లో గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ దాఖలు గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్ పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ, నల్లగొండ - ఖమ్మం - వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీకీ ఇప్పటి వరకు మొత్తం 85 నామినేషన్లు దాఖలైనాయి. ఇక వరంగల్ - ఖమ్మం - నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఇప్పటి వరకు 17 మంది 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. పీఆర్‌టీయూ బలపర్చిన అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డితోపాటు బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, టీజేఏసీ అభ్యర్థిగా హర్షవర్ధన్ రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ నామినేషన్‌ను వేశారు. అయితే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ దూరంగా ఉండడం గమనార్హం. తెలుగు రాష్టాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

## పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను గుర్తించండి

(మొదటి తరువాయి)

హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షతన డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో సోమవారంఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. తర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025 ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్.సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ప్రకాష్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు పోటెత్తిన భక్తులు

(మొదటి తరువాయి)

మరోవైపు, రైళ్లలో సీట్లు దొరకకపోవడంతో ప్రయాణికులు లోకో పైలట్ ఉండే ప్రాంతాల్లో కూర్చునే ప్రయత్నం చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో రైల్వేస్టేషన్ వెలుపల భక్తుల రద్దీ కారణంగా.. ఉత్తర రైల్వే ప్రాంతంలోని లఖ్‌నవూ డివిజన్ ఫిబ్రవరి 9 మధ్యాహ్నం నుంచి 14 అర్ధరాత్రి వరకు ప్రయాణికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మహాకుంభ్‌లోని ఎనిమిది రైల్వే స్టేషన్లు ప్రత్యేక రైల్వే సేవలను అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ కార్యక్రమం ప్రారంభమై 28రోజులు గడుస్తున్నా.. రద్దీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. దాదాపు 200-300 కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లే. గంటల కొద్దీ యాత్రికులు వాహనాల్లోనే ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్-కాన్పుర్, ప్రయాగ్‌రాజ్-లఖ్‌నవూ-ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్-వారణాసి-మిర్జాపుర్, ప్రయాగ్‌రాజ్-రేవా వెళ్లే జాతీయ రహదారుల్లో మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కొనసాగుతోంది.

## తెలుగు పంచాంగం 10/2/2025,మంగళవారం

**సమయ సమాచారం:**

సూర్యోదయం: ఉదయం 6:47

సూర్యాస్తమయం: సాయంత్రం 6:13

**తిథి:**

శుక్ల పక్ష చతుర్దశి – ఫిబ్రవరి 10 సాయంత్రం 6:57 నుండి ఫిబ్రవరి 11 సాయంత్రం 6:58 వరకు

పూర్ణిమ – ఫిబ్రవరి 11 సాయంత్రం 6:58 నుండి ఫిబ్రవరి 12 రాత్రి 7:30 వరకు

**నక్షత్రం:**

పుష్యమి – ఫిబ్రవరి 10 సాయంత్రం 6:00 నుండి ఫిబ్రవరి 11 సాయంత్రం 7:29 వరకు

ఆశ్లేషా – ఫిబ్రవరి 11 సాయంత్రం 7:29 నుండి ఫిబ్రవరి 12 రాత్రి 9:03 వరకు

**శుభ సమయాలు:**

అమృతకాలం: మధ్యాహ్నం 12:11 నుండి 1:48 వరకు

అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు

**అశుభ సమయాలు:**

రాహుకాలం: మధ్యాహ్నం 3:14 నుండి 4:39 వరకు

యమగండం: మధ్యాహ్నం 12:24 నుండి 1:49 వరకు

దుర్ముహూర్తం: ఉదయం 9:25 నుండి 10:11 వరకు, సాయంత్రం 4:40 నుండి 5:26 వరకు

వర్జ్యం: ఉదయం 7:17 నుండి 8:53 వరకు

**పండితుల సూచన:**

మంగళవారం హనుమంతుడిని పూజించడం శుభప్రదం. హనుమాన్ చాలీసా పారాయణం, సుందర కాండ పఠనం మంచి ఫలితాలను ఇస్తాయి.

# విజయవంతంగా ముగిసిన వాలీబాల్ ప్రీమియర్ లీగ్

- ఆమనగల్లు వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- విన్నర్ గా స్ట్రైకర్స్ జట్టు
- రన్నర్ గా లోకల్ స్టార్స్ జట్టు




**ఆమనగల్లు, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రంలో ఇండియన్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ విధానంతో ఆమనగల్లు వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు వాలీబాల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించారు. రెండు రోజులు నిర్వహించిన ఈ టోర్నమెంటులో మొత్తం పది జట్లు హోరా హోరిగా పాల్గొనగా విన్నర్ గా స్ట్రైకర్స్ జట్టు మొదటి స్థానంలో, రన్నర్ గా లోకల్ స్టార్స్ జట్టు నిలిచాయి. టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు మనోహర్ రెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినూతన తరహాలో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ నిర్వహించడం సరికొత్తగా ఉంది, ఇలాంటి టోర్నమెంటులతోనే ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లండన్ జగన్ (జె.ఎస్), పవన్ కళ్యాణ్, ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్, ఏనమల రమేష్, కోరే మహేందర్, ఆర్గనైజర్లు గోరటి దేవేందర్, కోరే రవి, సురేష్, చాంద్ పాషా, గౌస్, భరత్, మల్లేష్, వెంకట్, క్రీడాకారులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

# బీసీ మహాసభ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం

బీసీ మహాసభ డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీసీ మహాసభ కార్యవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా బీసీ మహాసభ డైరీ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన పార్టీ ప్రదీప్ మరియు రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా యువత ఉపాధ్యక్షుడు మంగ అశోక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారబోయిన సదానంద యాదవ్, స్టేట్ స్టీరింగ్ కమిటీ ఆర్య కటిక కృష్ణంరాజు, వేణుగోపాల్, మాధవాచారి, గౌరవ అతిథులు రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ విభాగ నాయకులు శ్రీనివాస్ యాదవ్, బిసి మహాసభ జిల్లా కమిటీ నాయకులు అంతిరెడ్డిగూడెం యాదయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంఎంకె మల్లేష్ భారత్ ముదిరాజ్ బిసి మహాసభ టౌన్ యువత పాలాది శ్రీనివాస్ పద్మశాలి ఢిల్లీ రమణ రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షుడు శ్రీధర్ వర్మ మాట్లాడుతూ తెలంగాణలో నూటికి 65 శాతం ఉన్న బీసీలు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ అన్ని రంగాలలో ప్రాధాన్యత మరియు భావితరం భవిష్యత్తు కోసం సామాజిక ఆత్మగౌరవం ఈ నినాదంతో బీసీ మహాసభ మరిన్ని కార్యక్రమాలకు పునాది వేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిసి మహాసభ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# గుండగోని భరత్ గౌడ్ ను సత్కరించిన రవి రాథోడ్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడిగా గుండగోని భరత్ గౌడ్ నియమితులైన సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్ చిక్కడపల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవి రాథోడ్ మాట్లాడుతూ, “భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టే మంచి పేరు తేవాలని, రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు రావాలని” మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కార్పొరేటర్ రవి చారి, బిజెపి పార్టీ సీనియర్ లీడర్ కిరణ్, తెలంగాణ బిజెపి పార్టీ గిరిజన మోర్చా మీడియా కన్వీనర్ ప్రవీణ్ నాయక్, గ్రేటర్ హైదరాబాద్ బిజెపి పార్టీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు బన్సీ లాల్, మరియు బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బడులకు అ ‘పూర్వ విద్యార్థులు’ సహకారం




**యాచారం,ఫిబ్రవరి 10( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
పలువురు పూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలను మరువలేదు … విద్యాబుద్ధులు నేర్పిన బడికి … ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఏదైనా మంచి చేయాలని సంకల్పించారు…. ఉద్యోగరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడినా పాఠశాలలో సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాను . వారు చదువుకున్నప్పుడు లేని వసతులను నేటి తరానికి అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి 1992–1993 లో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారు చదివిన పాఠశాలను మేము అభివృద్ధి చేసుకుంటాము అని ముందుకు వచ్చి ప్రస్తుతం రూ.1,00,000/– (ఒక లక్ష) పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ శ్రీ కి అందజేశారు.. ఈ సంధ్భంగా పూర్వ విద్యార్థులు మెద్దు మంజుల రెడ్డి , జ్యోతి రెడ్డి మాట్లాడుతూ… చదువుకున్న పాఠశాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం తమ బ్యాచ్ రూ.1 లక్షల అందించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామన్నారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థు లు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల మంజుల రెడ్డి ,జ్యోతి రెడ్డి , జంగయ్య , జైపాల్ రెడ్డి , విష్ణు వర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ ,భూపాల్ రెడ్డి ,జంగారెడ్డి, జంగయ్య, బాలయ్య , శేఖర్ రెడ్డి, జంగయ్య , వెంకట్ రెడ్డి , జగన్ నాయక్ ,చంద్ర శేఖర్ రెడ్డి , బాలామణి . ఈకార్య్రమంలో విశ్రాంతి ఉపాద్యాులు పాపి రెడ్డి సార్ , బన్నె శ్రీశైలం, రవీందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు .

# మాలి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి



**హైదరాబాద్, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పూలే దంపతుల వారసత్వం కలిగిన మాలి కులస్తులు సోమవారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాలి కులస్తులు ఉమ్మడి రాష్ట్రంలో ఎస్టీలుగా ఉండగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీల జాబితాలో చేర్చడంతో అన్ని రంగాల్లో వెనుకబడి పోయామని వారు విజ్ఞప్తి చేశారు. 2008లో వైయస్సార్ సీఎం గా ఉన్నప్పుడు జ్యోతి బా పూలే జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించారని, ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ గా పేరు మార్చడం శుభ పరిణామమని తెలిపారు. మాలి కులస్తులకు ఎస్టీ హోదా కల్పించడంతో పాటు, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలి కులస్తులకు టికెట్లు కేటాయించాలని, హైదరాబాదులో మాలి ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని కోరారు. మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పటేల్, ప్రధాన కార్యదర్శి షిండే తదితరులు డిప్యూటీ సీఎం కు విజ్ఞప్తి చేశారు.

# రఘుపతి పేట (రామగిరి) లో శ్రీ సీతారాముల కళ్యాణం

- పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్




**కల్వకుర్తి, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట (రామగిరి) దుందుభి నది ఒడ్డున గల శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్ పాల్గొన్నారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “భక్తుల విశ్వాసానికి ప్రతీకగా శ్రీ సీతారాముల స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటాయి. ప్రజలందరూ సుఖశాంతులతో ఐక్యంగా వర్ధిల్లాలని దేవుని ప్రార్థిస్తున్నాను,” అని తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట



**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** యాచారం మండలం కొత్తపల్లి శ్రీ వెంకటేశ్వర గుట్ట దగ్గర నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేదపండితులు ప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో త్రయాహ్నిక యంత్ర సాహిత యాగ ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం నుండి సోమవారం వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలు గ్రామాల ప్రజలు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు

## భర్త ఆస్తి వాటా కోసం న్యాయ పోరాటం, మహిళా ఆత్మహత్యాయత్నం

**యాచారం, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మంథని గౌరెల్లి సమీపంలో ఉన్న కేసీ తండాకు చెందిన జేర్పుల కమలమ్మ తన భర్త ఆస్తి వాటా కోసం న్యాయ పోరాటం చేస్తూ, సోమవారం ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ 15వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. అప్రమత్తమైన ఇబ్రహీంపట్నం పోలీసులు వెంటనే కమలమ్మను కాపాడి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కమలమ్మ మాట్లాడుతూ, "భర్త ఆస్తిలో వాటా కావాలని కోర్టులో సివిల్ కేసు వేశాను. న్యాయం కోసం పోరాడుతుంటే, అందడం లేదని మనస్థాపం చెందాను," అని తెలిపారు.

## డాక్టర్ భీమా నాయక్ ని పరామర్శించిన చిన్నా రెడ్డి




**వనపర్తి, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి పట్టణం టీచర్స్ కాలనీ కి చెందిన డాక్టర్ సుగుణావత్ భీమా నాయక్కి ఆపరేషన్ అయినందుకు ఆయన ఇంటికి వెళ్లి చిన్నారెడ్డి పరామర్శించడం జరిగింది. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని ఆరోగ్య నియమాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని భీమానాయక్ కి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వెంటస్టేట్ యూత్ కాంగ్రెస్ నాయకులు రవికిరణ్, వనపర్తి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలే మల్లేష్ గౌడ్ ను పరామర్శించిన టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కడ్తాల్, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల గౌడ సంఘం అధ్యక్షులు మాలే మల్లేష్ గౌడ్ తండ్రి మాలే లక్ష్మయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని సోమవారం టాస్క్ – సి.ఓ.ఓ. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షునిగా ఆనంద్ గౌడ్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణానికి చెందిన కార్వాంగ ఆనంద్ గౌడ్ బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షునిగా నియమించబడ్డారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణ చౌరస్తాలో బీసీ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని సోమవారం అందుకున్నారు.
ఈ సందర్భంగా ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, "అన్ని కులాల జనాభాకు అనుకూలంగా రిజర్వేషన్ అమలు జరిగేలా, హక్కుల సాధనకు పోరాడుతాను," అని తెలిపారు.

## బదిలీ పై ఆర్జీఐ అవుట్‌పోస్టుకు ఎస్ఐ యాదయ్య



**ఆమనగల్, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ యాదయ్య తాజాగా ఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆయన తన విధులను నేడు పూర్తి చేసి, కొత్త నియామక ప్రాంతమైన ఆర్జీఐ అవుట్‌పోస్టుకు బదిలీ అయ్యారు.
ఈ సందర్భంగా ఆమనగల్ ఎస్ఐ వేంకటేష్ యాదవ్ అభినందిస్తూ, "యాదయ్య ఈ కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి మరెన్నో విజయాలు సాధించాలని ఆశిస్తున్నాము," అని తెలియజేశారు.

## నేడు ఆమనగల్లు ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం




**ఆమనగల్లు, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం పాట కార్యక్రమం నేడు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 గంటలకు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో జరుగుతుంది అని ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బద్యనాథ్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగినవారు వాహనాల వేలం పాటలో పాల్గొనాలంటే, ధారావత్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చు అని సీఐ తెలిపారు.

## .పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**యాచారం,ఫిబ్రవరి 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మేడిపల్లి – నక్కర్త జిల్లా పరిషత్ పాఠశాలలో 2015–2016 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం... నిర్వహించారు. ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులుని ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రైవేటు రంగాల్లో రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, జంగయ్య,జగదీశ్వర్, గణేష్, మురళీ, లక్ష్మణ్, వెంకటేష్,రాజు విద్యార్థులు వన్నడపు శ్రీకాంత్ , అలంపల్లి రాజు రత్నాకర్, యాదగిరి, శ్రీకాంత్,పృథ్వీరాజ్, సైదులు,వెంకటేష్, సురేష్, మల్లేష్, మౌనిక,మమత వర్షా, జ్యోతి అనుష మరియు ఇతర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## యాచారం వద్ద కారు, తుఫాన్ వాహనం ఢీ, నలుగురికి తీవ్ర గాయాలు

**యాచారం, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
యాచారం మండల పరిధిలో గునగల్ వద్ద కారు, తుఫాన్ వాహనం ఎదురెదురుగా ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణం చేస్తున్న మేడిపల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు అతని కుటుంబ సభ్యులు నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే యాచారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ బూనీల సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం





**కడ్తాల్, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీశ్రీశ్రీ బూనీల సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవ ఆలయంలో సోమవారం అర్చకులు, మేల్లూరి వెంకటేశ్వర శర్మ, అనువంశిక అర్చకులు అయ్యగారి వెంకటేష్, శ్రీధర్ పంతులు, శ్రీ నరసింహ మూర్తి, శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో వేదమంత్రోచరణల మధ్య స్వామి వారి కల్యాణోత్సవం వైభవపీతంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు పాలాది ఆంజనేయులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి , మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్, టి పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, కడ్తాల్ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బి. ఆనంద్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు బాచిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, హాజరై స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు. అనంతరం మహిళలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు తరలివచ్చారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ భక్త బృందం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ చేకూరి వెంకటేష్, గ్రామ పెద్దలు మిర్యాల మల్లప్ప, గూడూరు జంగారెడ్డి , సాయి రెడ్డి, వెంకట్ రెడ్డి, బాచిరెడ్డి అశోక్ రెడ్డి, గంప రాములు, గూడూరి రాములు, పత్యా నాయక్, నరేందర్ రెడ్డి, హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యామ్ తో గ్రామీణ రోడ్ల అభివృద్ధి






## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కడ్తాల్, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైబ్రి డ్ ఎన్యూనిటీ మోడ్ (హ్యామ్) లో కల్వకుర్తి ని యోజకవర్గంలోని పంచాయతీరాజ్ రోడ్లను అభి వృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దేశంలోనే మొదటి సారిగా హ్యామ్లో కల్వకుర్తి రోడ్లను మాడల్ గా అభివృద్ధి పరిచి మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో రైతు వేదిక సమావేశ మందిరంలో కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండలాల రైతులకు మొత్తం 416యూనిట్లకు గాను 51యూనిట్ల స్పిన్కర్లు పంపిణి ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా హైబ్రిడ్ ఎన్యూనిటీ మోడ్లో నియోజక వర్గంలోని పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. తాను నియోజక వర్గంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని ఎ న్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే కోట్ల రూపాయలు మంజూరు చేయించామన్నా రు. ఆర్అండీబీ రోడ్లకు 189కోట్లు, పీఆర్ రోడ్లకు 91కోట్లు, ఇతర రోడ్లకు 15కోట్లు మంజూరు చే యించినట్లు తెలిపారు. హ్యామ్లో ప్రభుత్వం 40 శాతం నిధులిస్తూ మిగతా 60శాతం బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వమే గ్యారెంటీ ఇస్తుందని తెలిపారు. ఉనికి చాటుకోవడానికే ప్రతిపక్షాల విమర్శలు ప్రతిపక్ష పార్టీల నాయకులు ఉనికి చాటుకో వడానికే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఆరోపించారు. రైతు భరోసా రైతులందరికీ అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు, బిటిరోడ్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, ఏడీఏ ఆదిలక్ష్మి, ఏవో శ్రీలత, పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, బీక్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యా నాయక్, నాయకులు హన్మ నాయక్, చేగూరు వెంకటేష్, నరేష్ నాయక్, బాల్ రాజ్, జహంగీర్ బాబా, అశోక్, హిర సింగ్, రామకృష్ణ, హెచ్ఓ సామ్య, అదికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# దైవచింతన మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యం కలిగిస్తుంది





## -పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నరావుల


**కొత్తకోట, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
దైవచింతన ఆత్మస్థైర్యాన్ని మానసిక ప్రశాంతతను ఇస్తాయని సోమవారం పలు పూజా కార్యక్రమంలో పాల్గొన్న రావుల చంద్రశేఖరరెడ్డి మాజీ ఎం.పి,రాష్ట్ర బి.ఆర్.ఎస్ నాయకులు అన్నారు. కొత్తకోట కానయపల్లి గ్రామాలలో మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం తమ ఇంటి దైవం అయిన వెంకటగిరి గట్టు శ్రీ శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు పట్టువస్త్రాలు సమర్పించి రావుల వరలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. కొత్తకోట పట్టణములో నూతనంగా నిర్మించిన అంబా భావాని ఆలయములో శిఖర,గరుడ స్తంభ, కలుశ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయ పూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనది అని భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో యువత పాల్గొని సమాజములో శాంతి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దైవ దర్శనం,ఆధ్యాత్మిక కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత ఆత్మస్థైర్యం కలుగుతాయని మంచి కార్యక్రమాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# రామగిరి నరసింహ స్వామి ఆలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**కల్వకుర్తి, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రఘుపతి పేటలోని రామగిరి నరసింహ స్వామి ఆలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కమిటీ సభ్యులు, అర్చకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చకులు ఆలయ చరిత్ర గురించి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు వివరించారు. ఆలయ అర్చకులు ఆయనను శాలువతో సత్కరించారు.

# చిన్న బోయిన సిగ్నల్ వ్యవస్థ





**వనపర్తి, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారులకూడళ్ళలో వాహనదారులు తికమక పడుతున్నారు ఏర్పాటుచేసిన సిగ్నల్ వెలగడం లేదు చాలా చోట్ల ట్రాఫిక్ పోలీస్ షెల్టర్లుఏర్పాటు చేసినప్పటికీ ఏ ఒక్కరోజు వాటిలో పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు కనబడలేదని వాహనదారులు చౌరస్తా దగ్గర ప్రయాణం చేయాలంటే భయాందోళన పడుతున్నారని కొన్ని ప్రాంతాలలో కొత్తగా ప్రయాణించే వాహనదారులకు రహదారులు ఎటు వెళ్ళాలో తెలియక వాహనాలను నిలిపి రోడ్డు వెంబడి ఉన్న జనాలను తెలుసుకొని వెళ్లవలసి వస్తుంది. ముఖ్యంగా నాగవరం ఎక్స్ రోడ్ దగ్గర కొత్తకోటకు, పెద్దమందడికి వెళ్లే బస్సులు ఇటు కొత్తకోట వైపై ,అటు పెద్దమందడి వైపు వెళ్తున్నయో తెలియక కన్ఫ్యూజ్ అవుతూ ప్రమాదాలుజరుగుతున్నాయి,అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడం వేగనియంత్రిక బోర్డులేకపోవడం ,కొత్తకోట ఎటువైపు పెద్దమందడి ఎటువైపు అని వాహనదారులు అడిగి తెలుసుకుని వెళ్లవలసి వస్తుంది భగీరథ చౌరస్తా దగ్గరప్రయాణికులకు,భయాందోళనస్థితిలో ఎన్నోసార్లు ఆక్సిడెంట్లు అయినా సందర్భాలు ఉన్నాయి భగీర చౌరస్తా దగ్గర దీనిపై ఆర్ అండ్ బి అదేకారులు దీనిపై దృష్టి ఉంచి ఈ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు ముఖ్యంగా చౌరస్తాలో ఉండే వ్యాపారస్తులు కోరుతున్నారు.

# విద్యార్థికి ప్రధాని మోదీ ప్రశంస పత్రం



**వనపర్తి, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి చాణక్య హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి బి. ప్రణయ్ కుమార్ కు భారత ప్రధాని నరేంద్ర మోడీ నుండి ప్రశంసా పత్రం పంపించడం జరిగిందని చాణక్య హై స్కూల్ ప్రిన్సిపాల్ సాజు పాల్ తెలిపారు.గత సంవత్సరం దసరా సెలవుల సమయంలో గుజరాత్ వడ్ నగర్ లో ప్రేరణ అనే వ్యాసరచన శిక్షణ కార్యక్రమం వారం రోజులపాటు జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా 600 మంది విద్యార్థులు పాల్గొని శిక్షణ పొందగా, వనపర్తి జిల్లా నుంచి వెళ్లిన ప్రణయ్ కుమార్ కు ప్రశంసా పత్రం రావడంతో చాణక్య హై స్కూల్ ప్రిన్సిపల్ , తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొందుర్గు కబడ్డీ టోర్నమెంట్‌కు కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డికి ఆహ్వానం



**కొందుర్గు, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఫిబ్రవరి 19న హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించనున్న 11వ ఓపెన్ టూ ఆల్ మరియు రూరల్ కబడ్డీ టోర్నమెంట్‌కు కామారెడ్డి బిజెపి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని ఆహ్వానించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డితో కలిసి ఛత్రపతి శివాజి యూత్ సభ్యులు ఈ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో గతంలో అనేక మంది అతిథులు పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రత్యేక అతిథులుగా వెంకటరమణ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని యువకుల కోరిక మేరకు, వెంకటరమణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు మరియు ఖచ్చితంగా హాజరుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షులు యాదగిరి, యువమోర్చ నాయకులు పెరమళ్ళ యాదయ్య, రాజేష్, హరి, మాణిక్యం, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని చోక్కనపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి కొమ్ము రమేష్ కూతురు ఆరాధ్య ఇటీవల షాద్ నగర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో మరణించిన విషయం తెలిసి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆరాధ్య కుటుంబాన్ని పరామర్శించారు. కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, "అన్ని విధాలుగా అండగా ఉంటాను మరియు ప్రభుత్వ పరంగా వచ్చే ప్రయోజనాలను అందిస్తాను" అని భరోసా కల్పించారు. కొమ్ము రమేష్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని కుటుంబ సమక్షంలో వివరించారు. అనంతరం ఆరాధ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్, వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పర్వత్ రెడ్డి, కొయ్యల పుల్లయ్య, మట్ట భరత్, ఎర్ర శీను మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## పడకల్ గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**తలకొండపల్లి, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీశైలం, జగ్గారెడ్డి, తిరుపతి, రమేష్, రఘుపతి, గౌస్, రాఘవేందర్, మల్లేష్, విజయ్, కిరణ్, మహేష్, బండగల చందు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**కడ్తాల్, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండల పరిధిలో శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పూజారులకు గత ఐదు సంవత్సరాలుగా 60 వేల రూపాయలు జీతం ఇస్తున్న సందర్భంగా ఈ సంవత్సరం కూడా పూజారులకు 60 వేల రూపాయలు అందించిన శ్రీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి.

## ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విద్యావేత్త కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి






**నల్గొండ, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసేందుకు విద్యావేత్త, విద్యారత్న, లోటస్ ల్యాప్ ప్రభుత్వ పాఠశాలల ఛైర్మన్, లయన్ కోమాటి రెడ్డి గోపాల్ రెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. విద్య, పర్యావరణ స్థిరత్వం మరియు సమాజ అభివృద్ధికి అంకితమైన నాయకుడు. తెలంగాణ రాష్ట్ర హరిత రాయబారిగా, పర్యావరణ పరిరక్షణ, అటవీ పెరుగుదల మరియు స్థిరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి కార్యకలాపాలు అమలు చేయబడుతున్నాయి. ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఇపిడిసి) కు జాతీయ సలహాదారుగా, వాతావరణ మార్పులపై వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది మరియు స్థిరమైన అభివృద్ధికి సహాయపడుతుంది. లోటస్ ల్యాప్ ప్రభుత్వ పాఠశాలల ఛైర్మన్, సమగ్ర విద్యను ప్రోత్సహిస్తుంది మరియు పర్యావరణ అవగాహన మరియు నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది. తెలంగాణ గుర్తింపు పాఠశాల నిర్వహణ సంఘం (టిఆర్ఎస్ఎంఎ) ఒక ప్రసిద్ధ రచయితగా, అతను విజయం కోసం "సక్సెస్, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు" వంటి పుస్తకాలను వ్రాస్తాడు మరియు తన బహుముఖ పాత్రల ద్వారా పఠన రచనలను అందిస్తున్నాయి, విద్యా రత్నా డాక్టర్ లయన్ కోమాటి రెడ్డి గోపాల్ రెడ్డి మనం కోరుకున్న విద్యలో సానుకూల మార్పును తీసుకువస్తూనే ఉన్నాడు మీ ఫీల్డ్‌లో ఉన్నత స్థాయికి చేరుకోండ.

## కృష్ణ నగర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా 178 ఓట్లతో బుడుగు రవీందర్ గెలుపు

**యూసుఫ్ గూడా, ఫిబ్రవరి 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజక వర్గం యూసుఫ్ గూడా డివిజన్ శ్రీ కృష్ణ నగర్ పరిధిలో దాదాపుగా 30 ఏళ్ల కిందట మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేసారు. మున్నూరు కాపు సంఘం సభ్యులు, ఈ క్రమం లో ఈ నెల 10 వ తారీకు సోమవారం మున్నూరు కాపు అధ్యక్ష పదవికి ఎన్నికలు జరిగాయి. ఈ అధ్యక్ష పదవికి ఇద్దరు అభ్యర్థులు పోటీ పడ్డారు పోటీ పడిన అభ్యర్థుల లో తుమూల రవి కుమార్ ( సూర్యుని గుర్తు), బుడుగు రవీందర్( త్రాసు గుర్తు) పోటీపడ్డారు. ఈ ఎన్నికలు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగాయి. తదుపరి 3 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియ మొదలు అయ్యింది. మున్నూరుకాపు అధ్యక్ష పదవికి కాపు బిల్డింగ్ ప్రాంగణం లో ఎన్నికలు జరిగాయి. కౌంటింగ్ ప్రక్రియ సంఘం ఎలెక్షన్ ప్రకటించిన వివరాల ప్రకారం మొత్తం 259 ఓట్లు పోలు అయ్యాయి. వాటిలో తూముల రవి (81 ఓట్లు) మీద బుడుగు (259) 178 ఓట్ల మెజారిటీ తో గెలుపొందారు. ఎన్నికల ఫలితాలు అనంతరం విజేతగా నిలిచిన బుడుగు రవీందర్ ను శాలువాతో ఘనం అభినందనలు తెలిపారు. అనంతరం మున్నూరు కాపు సభ్యులు సభ్యులు






సభ్యులు ఓపెన్ టాప్ జీపులో జీపులో బ్యాండ్ తో కృష్ణ నగర్ పుర వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా తూముల రవి మాట్లడుతూ గెలిపించిన కాపు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్ష పదవి తో పాటు ఏకగ్రీవంగా గా మున్నూరు కాపు సంఘం పదవవులకు ఎన్నికయ్యారు. ఏక గ్రీవం గా ఎన్నికయిన వారిలో వి.తిరుపతి (వైస్ ప్రెసిడెంట్), పీ.అశోక్ (వైస్ ప్రెసిడెంట్), ఏ,సత్తయ్య (జెనరల్ సెక్రటరీ), బి.సురేష్ ( కోశాధికారి) ఎన్నికయ్యారు. బుడుగు రవీందర్ అధ్యక్ష పదవికి ఎన్నికైన సందర్భం గా మాజీ అధ్యక్షులు పేరుక రవీందర్, బుడుగు రవీందర్ కంటే ముందు ఉన్న అధ్యక్షులు తో పాటు కొలా శివ కుమార్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వంగూరులో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్‌లు

**-ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి**

**వంగూరు, ఫిబ్రవరి 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) పదవ తరగతి విద్యార్థులకు ఎం ఆర్ సి వంగూరు ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి హాజరయ్యారు.
కె.వి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, దేశంలో నేడు ప్రముఖులు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానానికి ఎదిగిన వారే" అని చెప్పారు. మోటివేషన్ స్పీకర్‌గా బ్రి. జా. నంద రెడ్డి విద్యార్థి జీవితంలో తల్లిదండ్రులు, గురువుల పాత్ర ముఖ్యమైందని, ఈ ముగ్గురి ని ఎప్పుడూ మరవకూడదని వివరించారు.
మోటివేషన్ తరగతులకు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు పలు కీలక అంశాలను బోధించారు:
తెలుగు – గోవర్ధన్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ ఉల్పర
హిందీ – చంద్రకళ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ కల్వకుర్తి
ఆంగ్లము – రాజలత, జెడ్పీహెచ్ఎస్ తాండ్ర
గణితము – సరిత, జెడ్పీహెచ్ఎస్ కుట్ర
భౌతిక శాస్త్రము – రాజ వర్ధన్ రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ తాండ్ర
జీవశాస్త్రము – విక్రమ్, జెడ్పీహెచ్ఎస్ అచ్చంపేట




సాంఘిక శాస్త్రము – శ్రీరాములు నాయుడు, జెడ్పీహెచ్ఎస్ వంగూరు
ఈ కార్యక్రమానికి డిఇఓ కార్యాలయం నుండి జిల్లా సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు (డి.ఎస్.ఇ.బి) కార్యదర్శి పి. రాజశేఖర్ రావు హాజరయ్యారు. కార్యక్రమానికి కన్వీనర్‌గా వంగూరు మండలం ఎం.ఇ.ఓ మురళీమోహన్ చారి వివరించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల 10 మంది హెచ్ఎంలు మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు భోజన వసతిని కల్పించారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డి ఈ కార్యక్రమానికి విరాళం అందజేశారు. ముఖ్య అతిథులు మరియు సబ్జెక్టు ఉపాధ్యాయులను మండల విద్యాశాఖ తరఫున శాలువతో సన్మానించారు.